**వీర్రెడ్డికి వేటంటే సరదా... కొండంత పిరికి కూడా-మరంచేత ఎర్రయ్యను చేరదీశాడు.**

# వేట



ఎర్రయ్య మంచి వేటగాడు తుపాకీ పట్టినాడంటె పులైనా గిలగిలతన్ను కోవాల్సిందే-తుపాకి లేకుండానైతే గుద్దుకు ముగ్గుర్ని నెత్తురు కక్కించ గలడు-ఈ రెండూ వీర్రెడ్డికి అవసర మనిపించాయి. మొదటి పని జంతువుల వేట - రెండవ పని మనుషుల వేట.

మనుషుల వేటలో ఆరితేరి, ధనధాన్యాదులేకాక మరిన్ని భూములు తన భూముల్లో కలుపుకోగలిగాడు. జంతువుల వేటలో ఆరితేరి, బోలెడు కీర్తి గడించాలని అతని తాపత్రయం.

అదే తాపత్రయంతో చాలాసార్లు వేటకు ఎర్రయ్యతో కలిసివెళ్ళాడు. కాని అదేమి విచిత్రమో ఎప్పుడూ కుందేళ్లతప్ప జింకలు కూడా కనిపించలేదు-కనీసం దుప్పికొమ్ము లన్నా గోడలకు బిగించవిది ఏీ బతికెందుకు?" అనుకున్నాడు. అతని బెడ్‌రూంలో ఏనాటిదో తండ్రి ఫొటోపక్కన చచ్చి పడున్న పెద్ద పులి? చూసి చూసి విసుగొచ్చింది. ఎన్నిసార్లు ముహూర్తాలు వేద మూరులైన బ్రాహ్మణోత్తములతో నిర్ణయించుకొని వేటకు వెళ్ళినా ఫలితం దక్కలేదు.

మరింక వీర్రెడ్డి కీర్తిలేకుండా బతకడం ఉత్తవేస్టని నిర్ణయించుకొని. జీపేసుకొని ఎర్రయ్యను వెంటబెట్టుకొని రాత్రిళ్ళు అడవుల వెంట తిరగసాగాడు.

అలాంటి సమయంలో ఒకసారి - ఆకాశం కడిగిన గంగాళంలా స్వచ్ఛంగా ఉన్నది. వెన్నెల పిండారబోసినట్లుగా. ఉన్నది. చుక్కలు చంద్రునితో పోటి పడలేక పోతున్నాయి. కీకారణ్యంలో జీపాపి ఎర్రయ్యను కిందికి దిగమన్నాడు

## అల్లం రాజయ్య

వీర్రెడ్డి.... డ్రైవరుకు బీడీకుతి వేసిందేమో టక్కున ఆపేసిండు. అప్పటి వరకు ఇరువై మైళ్ళు తిరిగినా చెవుల పిల్లి కూడా దొరకలేదు

"ఒరే ఎర్రిగా...."

"అయ్య బాంచెన్...."

"తుపాకి నా చేతికియ్యి" అన్నాడు హఠాత్తుగా వీర్రెడ్డి. ఎర్రయ్య తుపాకి వీర్రెడ్డి చేతికందించి దిక్కులు చూడ సాగాడు. వెన్నెల చెట్ల కొమ్మల సందు నుంచి అక్కడక్కడ పడుతోంది. ఎక్కడో అడివికోడి కూసినట్టు శబ్దం.... ఎర్రయ్య పాము చెవులు రిక్కించిండు

"ఏదో సప్పుడత్తవుంది దొర...."

"గదేరా.... గటుచూడు.... "వీర్రెడ్డి.

ఎర్రయ్య అటువేపు చూసిండు. టార్చిలైటు వెలుతురులాగా తవిసిచెట్టు దాటు నుంచి రెండు కళ్లు మెరుస్తున్నాయి. డ్రైవరు జీపులైట్లు తీసేసి సెర్చిలైటు పట్టుకొచ్చాడు సెర్చిలైటు ఆన్‌చేశాడు. ఏదీ కనిపించలేదు.

"పులాసనత్తంది దొరా?" ఎర్రయ్య ఎద్దులాగా శ్వాస ఎగపీలుస్తూ...."

"ఆఁ...." వీర్రెడ్డి చేతులు వణికినయ్.

డ్రైవర్ సెర్చిలైట్ తవిసిచెట్టు మొదట్లోకి ఫోకస్ చెయడం పులి 'గాండ్రు' మనడం. వీర్రెడ్డి చేతులో తుపాకి జారి పోవడం. ఒక్కసారే జరిగాయి

ఎర్రయ్య కిందపడ్డ తుపాకి తీసుకొని ముందు కురికాడు. వీర్రెడ్డి కళ్ళు భయంతో మూసుకుపోయాయి. పులి లైటు వెలుతురు లోనికి దుమికింది. డ్రైవరు కంగారుపడి లైటు ఆఫ్ చేశాడు.... అంతలోనే తుపాకి "ఢాం" మని పేలింది.... పులి అడివి దద్దరిల్లేటట్టు గాండ్రించింది.... పదిహేను నిమిషాల తరువాత....

పులి పక్కన వీర్రెడ్డి నిలుచున్నాడు. ఇంకా పులి నుదుటులో నుండి రక్తం కారుతోనే ఉన్నది....

వీర్రెడ్డి మీసాలమీద చెయ్యేసి.

"ఒరే ఎర్రిగా...."

"బాంచెన్...."

"పులిని గొట్టిందెవ్వరా?"

"తమరే బాంచెన్...."

వీర్రెడ్డి కులాసాగా. వీరుని లాగా నవ్విండు.

* * *

వీరారెడ్డి బంగళాలో ఫారెస్టు రేంజర్ అర్ధగంట నుంచి "అడివి జంతువుల రక్షణ" గురించి లెక్చరిస్తున్నాడు.

చివరగా....

"చట్టరీత్యా పులిని చంపడం నేరం..."

ఫారెస్టురేంజర్....

"కాదుమరి....పులంటే మాటలా...."

వీర్రెడ్డి...

"చంపింది నువ్వేకాదురా రోగ్...."

రేంజర్....

"ఆడికీ నేను మొత్తుకున్నానండి.... వాడే....లమ్డి కొడుకు...." వీర్రెడ్డి....

ఎర్రయ్య మాట్లాడాడనుకోలేదు... ఫారెస్టురేంజర్ ఎర్రయ్యను అరెస్టుచేసి తీసుకవెళ్ళాడు.

* * *

అదే రోజు రాత్రి ఆప్తమిత్రుల.
వుల పిలిచి వీర్రెడ్డి పార్టీయిచ్చి -
తను పులిని ఎట్లా వేటాడి
చెప్పాడు.... బంధువులు
వీర్రెడ్డిని అదే పనిగా - ?
అయ్యేదాకా పొగిడారు.

---

చురకలు :

**షోరూముల్లో జొరబడితే**

కౌంటర్ మీద డిజైన్లన్నీ
పరిచారు సంతోషం
కొంటామా లేదాని మా గుండె
సంకోచం వ్యాకోచం

అలిశెట్టి ప్రభాకర్